

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు

# తెలంగాణ జీవగడ్డ

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక



విలేకరులు కావలెను
తెలంగాణ జీవగడ్డ
తెలంగాణ జీవగడ్డ పేపర్, చానల్‌లో పనిచేయుటకు జిల్లా స్టాఫర్స్, ఆర్సీలు, మండల రిపోర్టర్స్ కావలెను. ఆసక్తి గలవారు వెంటనే కాల్ చేయండి 7993613224



ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , శనివారం 14-03-2026 సంపుటి :02 సంచిక : 156 పేజీలు :04 వెల : 3.00


# తెలంగాణ ఆర్టీసీలో




**జేపీసీ నేతల డిమాండ్లివే..**

- తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే చేపట్టాలి.
- 2021 వేతన సవరణ 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలి.
- మహాలక్ష్మి పథకం కింద ప్రతినెలా రూ.350 కోట్లు కోత లేకుండా ఇవ్వాలి.
- పాత బకాయిలు రూ.2,500 కోట్లు వెంటనే విడుదల చేయాలి.
- ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.
- ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి.
- అన్ని కేటగిరీల్లో పనిచేసే ఉద్యోగులపై అధిక పనిభారం తగ్గించాలి.




## మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజం

హైదరాబాద్, మార్చి 13 : గ్యాస్, పెట్రోల్ కొరతకు కేంద్రప్రభుత్వమే కారణమని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. కేంద్రప్రభుత్వ వైఫల్యంతోనే గ్యాస్ సమస్య వచ్చిందని ఫైర్ అయ్యారు. తెలంగాణలో గ్యాస్ కొరతపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈరోజు(శుక్రవారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. యుద్ధం నేపథ్యంలో కేంద్రం తక్షణం స్పందించాలని పట్టుబట్టారు. మూసీపై తెలంగాణ ప్రభుత్వానికి ఓ విజన్ ఉందని స్పష్టం చేశారు. పీపీటీ ద్వారా అన్ని అనుమానాలు నివృత్తి చేస్తామని తెలిపారు. మూసీపై గాంధీ మనవడు తుషార్ గాంధీకి తప్పుడు సమాచారం అందినట్లుందని అన్నారు.మూసీ నిర్వాసితులకు న్యాయం చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా కల్పించారు. మూసీ పరిసరాలను కాలుష్యం లేకుండా సుందరంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. మూసీ విషయంలో తమ ప్రభుత్వం అజెండా తెలపడానికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. మూసీపై ప్రతిపక్షాల నేతలు అనవసరపు విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీజేపీ తెలంగాణలో ఒక అజెండాతో ఉందని.. దేశవ్యాప్తంగా మరో అజెండాతో ఉందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతలకు తమ ప్రభుత్వంపై విమర్శలు చేసే హక్కు లేదని చెప్పుకొచ్చారు. ఆర్టీసీ కార్మికులకు అన్యాయం చేసిందే బీఆర్ఎస్ అని ఆగ్రహించారు. ఎలక్ట్రిక్ బస్సులను అమల్లోకి తీసుకురావడం కేంద్రప్రభుత్వం నిర్ణయమని తెలిపారు. అసెంబ్లీలో అన్నింటికి తాము సమాధానం చెబుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# రైతులకు శుభవార్త

- రైతు భరోసాపై ప్రభుత్వం కీలక ప్రకటన
- బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు
- పడేది ఈ తేదీల్లోనే
- రైతు భరోసా పథకంపై కీలక అప్డేట్
- ఈనెలాఖరులో రైతుల
- ఖాతాల్లోకి నిధులు
- రెండు విడతల్లో నిధులు పంపిణీకి
- ప్రభుత్వం ఏర్పాట్లు







# గ్యాస్ కొరత లేకుండా చూసే బాధ్యత మాది

హైదరాబాద్, ఫిబ్రవరి 13: దేశవ్యాప్తంగా నెలకొన్న ఇంధన, గ్యాస్ సరఫరా పరిణామాలపై తెలంగాణ ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టింది. అత్యవసర సేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరా అనేది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని గుర్తు చేస్తూ.. ప్రస్తుత పరిస్థితులపై మంత్రి ఉత్తమ్ పలు కీలక వివరాలను వెల్లడించారు.


2 లో

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక
జనరల్ న్యూస్
శనివారం
14.03.2026


## ది స్కౌట్ అండ్ గైడ్స్ డిస్ట్రిక్ట్ ఆర్గనైజేషన్
# కమిషనర్‌గా పాల్తీ రాజన్న



**ఉత్తర్వులు జారీ చేసిన ఎస్ జీ ఓ కమిషనర్ ఆఫ్ ఇండియా**

**తెలంగాణ జీవగడ్డ, జన్నారం**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ధర్మారం గ్రామానికి చెందిన పాల్తీ రాజన్న ను కరీంనగర్ జిల్లా స్కౌట్ డిస్ట్రిక్ట్ ఆర్గనైజింగ్ కమిషనర్ గా నియమిస్తూ శనివారం నేషనల్ కమిషనర్ ఆఫ్ ఇండియా ఉత్తర్వులు జారీ చేశారని,తెలంగాణ స్టేట్ స్కౌట్ ఆర్గనైజింగ్ కమిషనర్ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జన్నారం మండల వాసిని కరీంనగర్ జిల్లాకి ఎస్ జీ ఓ కమిషనర్ గా నియమాకమైనందుకు పాల్తీ రాజన్న కు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# భార్యను హత్య చేసిన భర్త అరెస్ట్

మర్చి 13,2026 వరంగల్ ఎస్ఆర్ నగర్ లో భార్య అనితను హత్య చేసిన భర్త అబ్బురబోయిన రాజును పోలీసులు అరెస్ట్ చేశారు.మద్యానికి బానిసైన రాజుకు,భార్య అనితకు తరచూ గొడవలు జరుగుతుండేవి.ఈ నేపథ్యంలోనే రాజు తన భార్యను హత్య చేశాడు.మృతురాలి సోదరి సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని,నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ జవ్వాజి సురేశ్ తెలిపారు.10 వేలు లంచం తీసుకుంటూ ఏసీబికి చిక్కిన సీనియర్ అకౌంటెంట్ అరెస్ట్యాదాద్రి భువనగిరి, యాదాద్రి భువనగిరి జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు లంచం తీసుకుంటూ పట్టుబడిన ప్రభుత్వ అధికారిని అరెస్ట్ చేశారు. మోత్కూర్‌లో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అకౌంటెంట్ మొహమ్మద్ ఖదీర్‌ను రూ.10,000 లంచం తీసుకున్న కేసులో ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఏసీబీ అధికారుల వివరాల ప్రకారం, ఒక ఉద్యోగి జీత బిల్లును ప్రాసెస్ చేయడానికి ఖదీర్ రూ.10,000 లంచం డిమాండ్ చేశాడు.డబ్బును ఫోన్‌పే ద్వారా పంపించాలని సూచిస్తూ,తన ఖాతాతో పాటు మరో సహోద్యోగి ఖాతాకు కూడా మొత్తాన్ని పంపించాలని కోరాడు.దీంతో బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు ఉచ్చుపన్ని నిందితుడిని పట్టుకున్నారులంచం స్వీకరించిన సీనియర్ అకౌంటెంట్ మొహమ్మద్ ఖదీర్‌ను అరెస్ట్ చేసిన ఏసీబీ అధికారులు, అతడిని హైదరాబాద్‌లోడసైబర్ కేటుగాళ్లను హడలెత్తిస్తున్న తెలంగాణ పోలీసులు.. 117 మంది అరెస్ట్!హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు కేటుగాళ్లపై ఉక్కుపాదం మోపుతున్నారు. విదేశాల్లో ఉంటూ మోసాలకు పాల్పడుతున్న క్రిమినల్స్ కు మ్యూల్ అకౌంట్లు సమకూరుస్తున్న వారిని వరుసగా అరెస్టులు చేస్తున్నారు.

ఫిబ్రవరిలో ఆపరేషన్ ఆక్టోపస్ పేర వేర్వేరు రాష్ట్రాల్లో దాడులు జరిపిన ప్రత్యేక బృందాలు 117 మంది నిందితులను అరెస్ట్ చేశారు. వీటిలో అత్యధికంగా ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్ నేరాలు 63 ఉన్నాయి. ఆ తరువాత 6 డిజిటల్ అరెస్టులు, 4ఓటీపీ ఫ్రాడ్, ఒక సోషల్ మీడియా మోసం కేసులు ఉన్నాయి. ఇక, గత నెలలో 34.76లక్షల రూపాయలను బాధితులకు రీఫండ్ చేశారు.

1081కేసుల్లో..ఆపరేషన్ ఆక్టోపస్ లో భాగంగా 16 రాష్ట్రాల్లో అరెస్ట్ చేసిన 117మంది నిందితులకు దేశవ్యాప్తంగా 1,081 కేసులతో సంబంధం ఉన్నట్టుగా వెల్లడైందని అదనపు పోలీస్ కమిషనర్ (క్రైమ్స్) ఎం.శ్రీనివాస్ తెలిపారు. వీరి ఖాతాల్లో నుంచి 139 కోట్ల రూపాయల లావాదేవీలు జరిగినట్టుగా నిర్దారణ అయ్యిందన్నారు. ఇక, నిందితుల నుంచి 36లక్షల రూపాయల నగదు, 221 మొబైల్ ఫోన్లు, 26ల్యాప్ టాప్ లు, 115 చెక్ బుక్కులు, 141 సిమ్ కార్డులు, 54 డెబిట్ కార్డులు, 56 షెల్ కంపెనీల స్టాంపులు, ఒక క్యాష్ కౌంటింగ్ మిషన్, 152 పాస్ బుక్కులు, 5 ట్రేడ్ లైసెన్సులు, 6 ఆడిట్ నివేదికలు, 3 లెడ్జర్లను సీజ్ చేసినట్టు వివరించారు.జోనల్ సైబర్ సెల్స్..ఇక, జోనల్ సైబర్ సెల్స్ కు గత నెలలో 2,963 పిటిషన్లు వచ్చాయి. వీటిలో 461 పిటిషన్లపై అధికారులు ఎఫ్ఐఆర్ లు నమోదు చేశారు. ఈ కేసుల్లో దేశంలోని వేర్వేరు ప్రాంతాల నుంచి 11మందిని అరెస్ట్ చేశారు. బాధితులకు 24.10 లక్షల రూపాయలను రీఫండ్ చేశారు.సైబర్ పెట్రోలింగ్..సైబర్ పెట్రోలింగ్ ను నిరంతరం జరుపుతూ ఇంటెలిజెన్స్ ట్రాకింగ్ ద్వారా ఆన్ లైన్ గేమింగ్, బెట్టింగ్ యాప్ లను సోషల్ మీడియాలో ప్రోత్సహిస్తున్న124 ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రాం ప్రొఫైళ్లను సైబర్ పోలీసులు గుర్తించారు. 539 పెయిడ్ అడ్వర్టయిజ్ మెంట్లను నడుపుతూ యువతను బెట్టింగ్, గేమింగ్ వైపు ఆకర్షితులను చేస్తున్నారు. ఈ క్రమంలో 124 ప్రొఫైళ్లను సోషల్ మీడియా ప్లాట్ ఫాంల నుంచి తొలగించారు.సీ మిత్ర..సీ మిత్ర ద్వారా గత నెలలో సైబర్ మోసాలకు గురైన 2,396మంది బాధితులకు ఫిర్యాదులు నమోదు చేయటంలో మార్గదర్శకత్వం అందించారు. ఈ క్రమంలో వచ్చిన కంప్లయింట్ల ఆధారంగా 257 జీరో ఎఫ్ఐఆర్ లను జారీ చేశారు. సైబర్ మోసానికి గురైతే బాధితులు వెంటనే 1930 నెంబర్ కు ఫోన్ చేయాలని అదనపు కమిషనర్ శ్రీనివాసులు సూచించారు. దాంతోపాటు లో కూడా ఫిర్యాదు చేయవచ్చన్నారు.

# గ్యాస్ కొరత లేకుండా చూసే బాధ్యత మాది




హైదరాబాద్, ఫిబ్రవరి 13: దేశవ్యాప్తంగా నెలకొన్న ఇంధన, గ్యాస్ సరఫరా పరిణామాలపై తెలంగాణ ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టింది. అత్యవసర సేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరా అనేది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని గుర్తు చేస్తూ.. ప్రస్తుత పరిస్థితులపై మంత్రి ఉత్తమ్ పలు కీలక వివరాలను వెల్లడించారు.మార్కెట్‌లో కొంత మేర గ్యాస్ కొరత ఉందని కేంద్ర ప్రభుత్వమే స్వయంగా ప్రకటించిందని, దానికి అనుగుణంగా రాష్ట్రాలకు కొన్ని మార్గదర్శకాలను జారీ చేసిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఉత్పత్తి పెంపు: ప్రొడక్షన్‌ను పెంచామని కేంద్రం తెలిపిందని, ఈ నేపథ్యంలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో సమన్వయం కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.కిరోసిన్ సప్లై: తెలంగాణ రాష్ట్రానికి 1740 కిలో లీటర్ల కిరోసిన్ సరఫరా చేస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ: కమాండ్ కంట్రోల్ రూమ్‌స్టేట్ లెవల్ కమిటీ: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో సివిల్ సప్లై కమిషనర్, పోలీస్ అధికారులు, ఇతర ఉన్నతాధికారులతో రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు.జిల్లా స్థాయి కమిటీలు: ప్రతి జిల్లాలో కలెక్టర్, ఎస్పీ, వైద్య అధికారులు కంపెనీ ప్రతినిధులతో కూడిన కమిటీలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తాయి.కమాండ్ కంట్రోల్ రూమ్: హైదరాబాద్‌లోని సివిల్ సప్లై కార్యాలయంలో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి, సరఫరాలో అంతరాయాలను నివారిస్తున్నారు. హోటల్స్, రెస్టారెంట్ల విజ్ఞప్తితమను కూడా అత్యవసర సేవల కింద గుర్తించి సిలిండర్లు సరఫరా చేయాలని హోటల్, రెస్టారెంట్ యజమానులు చేసిన విజ్ఞప్తిని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అత్యవసర సేవలకు గ్యాస్ కొరత లేకుండా చూసే పూర్తి బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందని ఉత్తమ్ చెప్పారు.

# రైతు భరోసాపై ప్రభుత్వం కీలక ప్రకటన

రైతులకు పంటల సాగు సమయంలో ఆర్థికంగా అండగా నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ప్రతీయేటా రెండు విడతల్లో ఎకరాకు రూ.6వేల చొప్పున నిధులు విడుదల చేస్తున్న విషయం తెలిసిందే.అయితే, రబీ సీజన్‌కు సంబంధించి జనవరిలో రైతు భరోసా నిధులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో వేస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ.. ఆలస్యం అవుతూ వస్తోంది. దీంతో రైతు భరోసా నిధుల కోసం గత కొన్ని నెలలుగా తెలంగాణ అన్నదాతలు ఎదురు చూస్తున్నారు.. అయితే, ప్రభుత్వం తాజాగా రైతు భరోసా నిధుల విడుదలపై కీలక అప్డేట్ ఇచ్చింది.తెలంగాణ కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి రైతు భరోసా నిధుల విడుదలకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. అన్నదాతల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. మొత్తం రూ.9వేల కోట్ల రైతు భరోసా నిధులను అర్హులైన రైతుల అకౌంట్లలో జమ చేయనున్నట్లు తెలిపారు. అయితే, ఈ నిధులను రెండు విడతల్లో పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నెలాఖరులోగా రూ.4500 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైందని.. మిగిలిన రూ.4500 కోట్ల నిధులను వచ్చే నెలలో మిగిలిన రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని మంత్రి వివేక్ వెంకట స్వామి పేర్కొన్నారు.ప్రతీసారి రైతు భరోసా పథకం కింద నిధులను రైతుల ఖాతాల్లో దశల వారీగా ప్రభుత్వం జమ చేస్తోంది. తొలుత ఎకరం నుంచి రెండు ఎకరాలు కలిగిన రైతులకు.. ఆ తరువాత నాలుగు ఎకరాలలోపు.. ఆ తరువాత ఐదు ఎకరాల వరకు కలిగిన రైతుల ఖాతాల్లో ప్రభుత్వం రైతు



భరోసా నిధులను జమ చేస్తోంది. ఈ సారి రబీకి సంబంధించిన రైతు భరోసా నిధులను ఈ నెలా చివరి వారంలో మూడు ఎకరాల లోపు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. నాలుగు, ఐదు ఎకరాలలోపు రైతులకు ఏప్రిల్ నెల మొదటి వారం లేదా రెండో వారంలో జమ చేస్తారని ప్రభుత్వ వర్గాల్లో చర్చ జరుగుతుంది.రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు రైతులతో కలిసి ఆందోళనలు నిర్వహించాయి. రైతు భరోసా పథకం నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రైతుల ఖాతాల్లో ఒకేసారి కాకుండా.. దఫాల వారిగా రెండు లేదా మూడు విడతల్లో రైతు భరోసా నిధులు జమ చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# 10 వేలు లంచం తీసుకుంటూ ఏసీబికి చిక్కిన సీనియర్ అకౌంటెంట్ అరెస్ట్

యాదాద్రి భువనగిరి,యాదాద్రి భువనగిరి జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు లంచం తీసుకుంటూ పట్టుబడిన ప్రభుత్వ అధికారిని అరెస్ట్ చేశారు. మోత్కూర్‌లో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అకౌంటెంట్ మొహమ్మద్ ఖదీర్‌ను రూ.10,000 లంచం తీసుకున్న కేసులో ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.ఏసీబీ అధికారుల వివరాల ప్రకారం, ఒక ఉద్యోగి జీత బిల్లును ప్రాసెస్ చేయడానికి ఖదీర్ రూ.10,000 లంచం డిమాండ్ చేశాడు.డబ్బును ఫోన్‌పే ద్వారా పంపించాలని సూచిస్తూ,తన ఖాతాతో పాటు మరో సహోద్యోగి ఖాతాకు కూడా మొత్తాన్ని పంపించాలని కోరాడు.దీంతో బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు ఉచ్చుపన్ని నిందితుడిని పట్టుకున్నారు.లంచం స్వీకరించిన సీనియర్ అకౌంటెంట్ మొహమ్మద్ ఖదీర్‌ను అరెస్ట్ చేసిన ఏసీబీ అధికారులు, అతడిని హైదరాబాద్‌లోని ఏసీబీ &ఏసీబీ కేసుల విచారణకు సంబంధించిన మొదటి అదనపు ప్రత్యేక న్యాయమూర్తి ఎదుట హాజరుపరచనున్నట్లు తెలిపారు.







# ఫిఫా వరల్డ్ కప్ 2026

ఇరాన్ ప్లేయర్ల ప్రాణాలకు మేం గ్యారెంటీ ఇవ్వలేం: ట్రంప్

ఇంటర్నెట్ డెస్క్: ఫిఫా ప్రపంచ కప్ 2026 సమరం మరికొద్ది నెలల్లో ప్రారంభం కానుంది. దీనికి అమెరికా, కెనడా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. ఈ ఏడాది జూన్ 11 నుంచి జులై 19 వరకు ఈ సాకర్ మెగా టోర్నీ జరగనుంది. అయితే పశ్చిమాసియాలో ఇరాన్‌తో ఇజ్రాయెల్, అమెరికా తీవ్ర స్థాయిలో యుద్ధం చేస్తోన్న సంగతి తెలిసిందే. దీంతో ఇరాన్ జట్టు ఫిఫా ప్రపంచ కప్‌లో పాల్గొనలేమని ఇప్పటికే తేల్చి చెప్పింది. అయితే మధ్యప్రాచ్యంలో యుద్ధం కొనసాగుతున్నప్పటికీ ఇరాన్ జట్టు ఫిఫా వరల్డ్ కప్ ఆడేందుకు స్వాగతిస్తామని ఫిఫా చీఫ్ జియాని పేర్కొన్నారు. తాజాగా ఆయన వ్యాఖ్యలపై అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ ఘాటుగా స్పందించారు.'ఇరాన్ ఫుట్‌బాల్ జట్టు ఫిఫా ప్రపంచ కప్‌లో ఆడటం, ఆడకపోవడం అనేది వారిష్టం. యుద్ధం పరిస్థితుల నేపథ్యంలో ఇరాన్ ఆటగాళ్లు అమెరికా వస్తే మాత్రం వారి ప్రాణాలకు, భద్రతకు మేము ఎలాంటి గ్యారెంటీ ఇవ్వలేం. కాబట్టి వీలైనంత వరకు ఇరాన్ ప్రపంచ కప్‌నకు దూరంగా ఉండటమే మంచిది' అని ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు.కాగా ఈ మెగా టోర్నీలో మొత్తం 48 జట్లు పాల్గొననున్నాయి. నాలుగేసి జట్లు 12 గ్రూపులుగా విడిపోయి మ్యాచ్‌లు ఆడతాయి. మొత్తం 104 మ్యాచ్‌లు జరగనుండగా.. అందులో 78 మ్యాచ్‌లు అమెరికాలో జరుగుతాయి. కెనడాలో 13, మెక్సికోలో 13 మ్యాచ్‌లు జరుగుతాయి. గ్రూప్ జిలో ఉన్న ఇరాన్.. బెల్జియం, ఈజిప్ట్, న్యూజిలాండ్ జట్లతో తలపడాల్సి ఉంది.





తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక








# ఏ బట్టలు.. ధరించాలో
# మాకు తెలుసు! మీకేంటి

‘ఏ అమ్మాయికి అయినా తనకు కంఫర్ట్ గా ఉండే దుస్తులు ధరించే స్వేచ్ఛ ఉంటుంది. ఎలాంటి డ్రెస్ వేసుకోవాలనేది అమ్మాయి ఇష్టం. మేము ఏ దుస్తులు ధరిస్తే మీకేంటి‘ అంటూ ఫైర్ అయ్యారు నటి రాశి ఖన్నా. తాజాగా ఆమె నటించిన చిత్రం ‘ఉస్తాద్ భగత్‌సింగ్’. పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు హరీశ్ శంకర్ తెరకెక్కించిన ఈ సినిమా 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో దుస్తులకు సంబంధించి, పెళ్ళి గురించి అడిగిన ప్రశ్నలకు రాశి ఇలా సమాధానమిచ్చారు. ‘నా పెళ్లి ఎప్పుడో నాకే తెలియదు. ప్రేమ వివాహమా, పెద్దలు కుదిర్చిన పెళ్లా అన్నది కూడా తెలీదు. ప్రస్తుతం సినిమాలతో బిజీగా ఉన్నా. పెళ్ళికి టైం లేదు‘ అన్నారు. పెళ్లి తర్వాత నటిస్తారా? అన్న ప్రశ్నకు ‘పెళ్లి తర్వాత కూడా అమ్మాయిలు వర్క్ చేయాలి. నటనకు ఎందుకు దూరమవ్వాలి‘ అని ప్రశ్నించారు. నటనకు ప్రాధాన్యం కనిపిస్తుంది ‘గత చిత్రాల ఫలితం గురించి ఇప్పుడు అనవసరం. ప్రస్తుతం నా దృష్టి అంతా ‘ఉస్తాద్ భగత్ సింగ్‘ సినిమాపైనే. ఇందులో నాతోపాటు శ్రీలీలే కూడా ఉంది. క్యారెక్టర్ లెంగ్త్ ఎవరిది ఎంత అనేది కరెక్ట్‌గా తెలియదుగానీ ఇద్దరం ఇందులో హీరోయిన్లమే. పాత్రలకు మంచి స్కోప్ ఉంది. ఇందులో మా ఇద్దరి నటనకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది.

